Such persons will serve as the sufficient condition for actualizing the unity in diversity of this world system. Such persons in our present historical situation must also serve as the sufficient condition for the ratification and implementation of the *Constitution.* The necessary features of a holistic world system can be described in print. The sufficient conditions for its actualization depend on the love, aspirations, sonscience and intelligence of actual human beings. Within the Earth Federation Movement today, citizens all around the world are actualizing this vision and hve begun living according to the *Earth Constitution* no longer according to the illegitimate and immoral system of warring nation states.

The holism of the new, liberating paradigm discovered by 20th century science was embodies in the *Earth Constitution* by establishing social and economic systems designed to produce the holistic consequences of peace, prosperity, justice, freedom and sustainability. It is this insight that is essential to human liberation. War and poverty are not essential to the human condition but are consequences of the global systems under which we currently struggle. If we establish different systems, different consequences will follow. You as reader are engaging the most important document of the 20th century, which can form the bases for a new and liberating world system in the 21st century.

Study of the *Constitution for the Federation of Earth* repays the student richly. For a model of a future world order emerges that not only transforms the fragmented and outdated paradigms of the present world disorder but shows itself to be entirely practical and imminently possible under the guidelines provided by Articles 17 and 19. The coneptual model presented here and affimed by the Provisional World Parliament at its 12th session in Kolkata, India, in 2010 presents only the highlights of the integrated planetary system initiated by the *Earth Constitution* and the Provisional World Parliament. I hope that the parameters of this model that I have sketched in this document may inspire people to evermore intensive study of the *Earth Consitution* and modeling of the transofrmed world system that it engenders.

As people begin to understand the vision, there is tremendous urgency that they also act on that vision with creativity, integrity and energy. The *Constitution* must be ratified in a founding ratification convention according to the Protocols already developed by the Provisional World Parliament. It converts the present failed world system to peace, prosperity, justice, freedom and sustainability. It replaces the U.N. Charter, with real democratic government keeping the valuable agencies of the U.N. as ministries of the Earth Federation. You are about to read the most important document produced by the 20th century- the document that will provide the foundation stone for the paradigm shift of the 21st century. *Nothing less than the fate of humanity and our precious planet Earth are at stake. We invite your participation. We invite you to a life of "civil obedience".*

ఋషి జన్మదిన సందర్భమున స్వామి దయానంద్ సరస్వతి గురించి హిందూ ధర్మము అనే టి.వి.-5 ఛానల్‌లో మాట్లాడుతున్న మంత్రి విఠల్ రావు ఆర్య, హరికిషన్ వేదాలంకార్, బసిరెడ్డి మరియు ఇతరులు



# మాంసాహారమును విడువలెను - శాఖాహారమును స్వీకరించవలెను : అసలు ఎందుకు ?

ఈ సమస్త కష్టకారక పరిస్థితుల మధ్య కూడా "ఆశ" అనే ఒక కిరణం మెరుస్తు న్నట్టుగా కనిపిస్తున్నది. ఈ దేశము విదురుడు, చాణక్యుడు, దయచందుడు, రవీంద్రానాథ్ ఠాగూర్ మరియు గాంధి యొక్క దేశము. ఇది "ఏకలా చలోరే" ఒక్కడివే నడువు అనే మాటను విశ్వసించును. చెడుకు ప్రారంభము సమూహము నుండి మరియు మంచి కేవలము ఒక్కరితోనే ప్రారంభించబడుతుంది దీనికి చరిత్ర సాక్ష్యము. శాఖాహారి ఆందోళనమును ఒకరు లేక ఇద్దరు వ్యక్తులు ప్రారంభించినా అవి తీవ్రమగును., వ్యాపకమగును, ప్రభావము చూపును మరియు సఫలమగును ఎందుకనగా దానితో విజ్ఞాన మున్నది, ఆధ్యాత్మమున్నది, చికిత్సాశాస్త్రమున్నది, అర్థ శాస్త్రమున్నది, నైతికత్వము మరియు మానవత్వమున్నది. ఎప్పుడైతే ఈ దేశము మాంసాహారమనే శాపము నుండి ముక్తిని పొందునో అప్పుడు పశు సంపదలో అనుకున్నంత మాంసా హారమనే శాపము నుండి ముక్తిని పొందునో అప్పుడు పశుసంపదలో అనుకున్నంత వృద్ధి జరుగును మరియు పాలు, పెరుగు, నెయ్యి మొదలైన వాటి నదులు మళ్ళీ ప్రవహించును, ఏ పసి పిల్లలు మరియు ప్రసవించిన ఏ తల్లి కూడా వీటి నుండి వంచితులై ఉండరు. పేడతో ఎంత వంట గ్యాసు, కరంటు మరియు ఫ్యూల్ లభించునంటే గ్యాస్ సిలండర్ కొరకు లైన్ కట్టేపని ఉండదు, కరంటు బిల్లు ఇబ్బంది పెట్టదు, డీజిల్ పెట్రోల్‌ను విదేశాల నుండి తెప్పించే అవసరమూ ఉండదు. స్వదేశీ ఎరువు ఎంత తయారవు తుందంటే రాసాయనిక ఎరువులపై ఆధారపడ నవసరము ఉండదు, వ్యవసాయ భూమి బీడుగా మారకుండా కాపాడబడును, ఏ వందల కోట్ల రూపాయల సబ్సిడీని రాసాయనిక ఎరువుల పరిశ్రమలకు ఇస్తారో అది అంతా మిగిలిపోవును. సేంద్రియ ఎరువులతో ఉత్పన్నమైన ఆరోగ్యవంత మైన అన్నము అనగా బియ్యము, పప్పులు, కూరగాయలు, పాలు, పండ్లు, మేత, నూనె మొదలైనవి లభించితే సమస్త రోగాల నుండి ముక్తి స్వతఃగానే లభించును. పంచగవ్య ములను (ఆవు పాలు, పెరుగు, నెయ్యి మజ్జిగ మరియు మూత్రము) సేవించడము వలన ఎలోపేథిక్ చికిత్సను విడిచి ఆయుర్వేదమును పునః స్థపించడముచేత మళ్లీ ప్రతీ సంవత్సరము వేల కోట్ల రూపాయల విదేశీ ధనాన్ని కాపాడుకోవచ్చును. పర్యావరణము ప్రదూషణము నుండి ముక్తిని పొందితే గంగా, యమునా, గోదావరి మొదలైన నదులు కూడా స్వచ్ఛముగా, శుద్ధముగా, పవిత్రముగా మారును. మానసిక స్థితి సాత్వికము కావడముచేత అపరాధ మానసిక వృత్తుల గ్రాఫ్ పడిపోవును మరియు ఆధ్యాత్మము బలపడును, మద్యపానముతో ముక్తి లభించును ఎందుకనగా మద్యపానానికి మాంసాహారానికి దగ్గర సంబంధము కలదు.

గోహత్య వలన ఏ సాంప్రదాయిక సుహృత భావము చెడిపోవుచున్నదో, సాంప్రదాయిక అల్లర్లు జరిగే అవకాశమున్నదో అది తనంతట తానే సమాప్తమగును. గోమయముపై ఆధారపడిన లఘు పరిశ్రమలు ఉదా: సబ్బులు, కాగితము, గ్యాస్, ప్లాయి, ఇటుకలు వీటి నిర్మాణము చేత గ్రామీణ ప్రాంతాలలోనే జీవనోపాధి కొరకు కొత్త ఆశలు చిగురించును. దీని వలన నగరాలవైపు గ్రామీణుల వలస ఆగిపోవును. భూకంపాలు, సుడిగాలులు, అకాల దుర్భిక్షము మొదలైన వినాశకారక ప్రాకృతిక ఆపదల నుండి ముక్తి లభించును. పక్క దేశాలలో జరిగే పశువుల దొంగ వ్యాపారము నుండి ముక్తి లభించును. దీని వలన రాజ్యాంగము లేక నీతి పట్ల విశ్వాసము మరియు గౌరవము కూడా పెరుగును. దేశము యొక్క మాంసము, తోలు పరిశ్రమ, రాసాయనిక ఎరువులు, మద్యము, ట్రాక్టరు మొదలైన వాటితో పొందే ధనము నుండి ఏ ఎన్నికల పద్ధతి భ్రష్టుపట్టుచున్నదో అది శుద్ధమగును. ఇదే ఆ ప్రశస్త పథము. దీని వలన భారతదేశము యొక్క ఆర్థిక వ్యవస్థలో కోరుకున్న మార్పులు తీసుకువచ్చి ఈ దేశము మళ్ళీ బంగారు పిట్టగా, స్వర్ణభూమిగా, దేవభూమిగా మారును. భారతదేశంలో వనరుల లోటు లేదుకాని ప్రగతిశాల దృష్టికోణము, రచనాత్మక రీతి నీతుల మరియు సకారాత్మక శక్తి యొక్క లోటు కలదు. ఈ లోటును ఈ దేశము యొక్క ప్రాచీన జీవన మూల్యములను స్వీకరించడము చేతనే దూరము చేయవచ్చును. ఈ దేశము యొక్క ప్రాణము వేదాలలో, ఉపనిషత్తులలో, దర్శనాలలో, స్మృతులలో, రామాయణములో మరియు భగవద్గీతలో ఉండును అందువలన భారతదేశము యొక్క అభివృద్ధి బాట ఈ ప్రాణముల గుండానే మొదలగును. ఆధునిక విజ్ఞానము, చికిత్సా శాస్త్రము, అర్థశాస్త్రము, సమాజ శాస్త్రము మరియు మానవ శాస్త్రము ఈ సత్యాన్ని తెలుపుతున్నది. గొప్ప సంతులు, సంప్రదాయులు ఈ దేశంలో ఏ సామాజిక, సమన్విత సంస్కృతిని సృజించారో అది కూడా ఈ వైపే చూపిస్తున్నది. మీతో ప్రార్థన -

మనము ఎక్కడైతే ఉన్నామో ఒక్కరమే ఉండని లేదా ఏదైనా సంగఠనం, సంస్థానము, సంప్రదాయము లేదా సమూహముతో కూడి ఉన్నాము. స్వహితము, సమాజ హితము, రాష్ట్రహితము మరియు ప్రపంచహితము కొరకు మన ప్రథమ కర్తవ్యము ఏమిటంటే మనము ఏ కారణము చేతనైనా మాంసాహారులమైతే ఆ కారణము యొక్క నిరుపేక్ష చేసుకొనవలెను. రెండవ కర్తవ్యము ఏమిటంటే తన సాంప్రదాయము లేక జాతిగత సమాజము, సంస్థానము, సంగఠనము మాంసాహారమును విడిచి శాఖాహారమును స్వీకరించాలని శ్రద్ధతో నిష్ఠతో ప్రయత్నము చేయవలెను. ఈ కార్యము విఫలమైనా కూడా పరవాలేదు. మూడవ కర్తవ్యము ఏమిటంటే మన స్తరానుగుణంగా ఫేస్‌బుక్, వెబ్‌సాయిట్, ఇంటర్‌నెట్ మొదలగు ఆధునిక సంచార సాధనాల ప్రయోగము శాఖాహార ప్రచారము కొరకు చేయవలెను. మన నాల్గవ కర్తవ్యము ఎలక్ట్రానిక్ మీడియా, సోషల్ మీడియా, ప్రెస్‌మీడియా, ఫిల్మ్ ఇండస్ట్రీ వారిని ఎట్టి పరిటస్థితుల్లోనైనా మాంసాహారానికి ప్రోత్సాహనము ఇవ్వకూడదని మరియు శాఖాహార ప్రచారములో సహాయకులు కావాలని తయారు చేయాలి. మన ఐదవ కర్తవ్యమేమనగా మన ముందు ఎంత భయంకరమైన కఠిన పరిస్థితులు వచ్చినా మనము ఏ కనిష్ఠ భావముతో శాఖాహారమును ఒక మిషన్ వలె ఒక జీవనపద్ధతివలె ఎల్లప్పుడూ కాపాడవలెను. మన ఆరవ కర్తవ్యమేమిటనగా తన ఆర్థిక సామర్థ్యాము సారముగా తమ స్వయముగా లేక ఎవరితోనైనా కలిసి లేక తన సంగఠనము, సంస్థానము నుండి ఈ పుస్తకము యొక్క హిందీ లేక ఇంగ్లీష్, ఉర్దూ, పంజాబీ, బెంగాలీ, గుజరాతీ, మరాఠీ, తమిళము, తెలుగు, కన్నడ, ఉడియా, అస్సామీ మొదలగు భాషలలో అనువాదము లేక ప్రకాశనము చేయించి దీనిని అధికాధిక సంఖ్యలో నిశ్శుల్కము వితరణ చేయవలెను ఇతరులను ఇలా చేయడానికి ప్రేరేపించవలెను. ఈ పుస్తకము యొక్క సారాంశమును కూడా ఒకటి రెండు పేజీల కరపత్రాల వలె ముద్రణ చేయించి పంచవచ్చును. ఈ విధమైన ముద్రిత సామగ్రి యొక్కసూచన మన మిషన్ యొక్క ముఖ్యాలయముకు కూడా పంపవలెను. మన ఏడవ కర్తవ్యము ఏమనగా శాఖాహార విషయాన్ని తీసుకొని వివిధ స్థలాల నుండి సెమినార్‌లు నడిపించాలిశాఖాహార

సమ్మేళనాలను ఏర్పాటు చేయాలి, ప్రచార యాత్రలు తీయవలెను, ముఖ్య మార్గములలో లేక స్థానాలలో పోస్టర్లు, హోర్డింగులు అతికించాలి. ఎందుకనగా మనము మాంసాహారాన్ని విడిపింపజేయాలి అందుకు మన శ్రద్ధ మరియు ప్రచారము మాంసాహార జనుల క్షేత్రములో సమాజములో, సాంప్రదాయములలో, జాతులలో వారి మాతృభాషలోనే చేయవలెను. ఏ సముదాయ మైతే నిరక్షరాస్యులో అక్కడ ప్రచారము యాత్రల చేత, సమ్మేళనాల చేత, సంగోష్ఠుల చేత చేయవలెను.

శాఖాహార మిషన్ ఒక సమగ్ర ఆందోళన వలె నడువలెను అందుకు ఒక విశేష సంస్థ దీని శ్రేయస్సును సమకూర్చడం నుండి కాపాడవలెను. ఈ కార్యానికి సంబంధించిన సమస్త సంగఠనములు తమ తమ స్తరానుగుణంగా ఏది సరియైనదో అదే విధంగా చేయవలెను. ఈ కార్యము ధనసంపాదనకో శ్రేయస్సును పొందడానికో లేక ఏదైనా స్వార్థపూర్తి కొరకో కాకుండా సమస్త మానవ కళ్యాణము కొరకు స్వీకరించవలెను. ఈ పని యొక్క ఒకే ఒక్క ఉద్యేశ్యమేమిటంటే మాంసాహరాన్ని విడిపించ వలెను అందుకు ఏదైనా విశేష సాంప్రదాయము యొక్క లేక సముదాయము యొక్క ధార్మిక భావనలు దెబ్బ తినకుండా శ్రద్ధ తీసుకొనవలెను. ఈ పూర్వాగ్రహముతో లేక కోపముతో కాదు. మనము ఈ విషయముపై కూడా శ్రద్ధవహించ వలెను. ఏమిటంటే కేంద్ర ప్రభుత్వములోనో లేక రాష్ట్ర ప్రభుత్వములోనే ఎల్లప్పుడు ఈ విధమైన కుచేష్టలు నిండి ఉండును. అవి మన వ్యక్తిగత హితములను, మన రాజనీతి హితములను మరియు మనకు నచ్చిన ఉద్యోగపతుల హితములు అన్నింటికన్నా గొప్పవని అనుకొని మాంసాహారమును మరియు మద్యపానమును అత్యధికముగా ప్రచలితము చేయడానికి, రాసాయనిక ఎరువుల మరియు ట్రాక్టర్ల ఉపయోగమును ప్రోత్సహించే చెడు నీతులను తయారు చేసి వాటిని క్రియాన్వితము చేసే దిశలో సక్రియులై ఉందురు. ఉదాహరణకు మీరందరు ఫిబ్రవరి, 2013 రెండవ వారంలో 'అమర్ ఉజాలా' మరియు 'దైనిక్ జాగరణ్' మొదలగు పత్రికల్లో ముద్రింపబడిన ఈ సమాచారము తప్పక చదవి ఉండవచ్చు ఏమనగా కేంద్ర ప్రభుత్వము తన స్తరానుగుణంగా గోమాంసమును తినే సలహా ప్రజలకు ఇస్తున్నది. కేంద్ర ప్రభుత్వము యొక్క అల్పసంఖ్యాక మరియు బాల వికాస మంత్రాలయము ఉత్తర్ ప్రదేశ్‌లో అల్పసంఖ్యాక బహుళ క్షేత్రాలలో శరీరంలో ఆక్సీజన్ సంరక్షణకు మరియు రక్తము తయారు కావడానికి ఆకు కూరలతోనే కోడి మాంసము మరియు ఆవు మాంసమును తినుమని సలహా ఇస్తున్నది. ఈ సలహాను ధైర్యంగా పత్రములను పంచి చేయుచున్నారు. ఎప్పుడైతే హిందూ సంగఠనములు దీనికి విరుద్ధంగా గొంతు ఎత్తారో, ప్రదర్శనలు చేసారో, ఈ విషయాన్ని పార్ల మెంటులో లేవనెత్తారో అప్పుడు ఆకరపత్రాలపైన ఆంక్ష విధించారు మరియు ఎవరి దగ్గరైతే ఈ కరపత్రాలు ఉన్నాయో వాటిని ప్రశాసనముకు తిరిగి ఇవ్వమని విజ్ఞప్తి చేశారు. ఈ సంఘటన మవానా (మేరఠ్) క్షేత్రానికి సంబంధించినది మరియు ఈ విషయము అందరికి తెలిసినదే ఉత్తర ప్రదేశ్‌లో గోహత్యకు విరుద్ధ ఆంక్షలు ముందు మండే ఉన్నాయి. ఉత్తరప్రదేశ్ అలహాబాద్ (ప్రయాగరాజ్)లో మహకుంబ మేళా జరుగుతూ ఉండేను అక్కడ హిందూ సంత మహాత్ములు మరియు శ్రద్ధాలు జనులు కోట్ల సంఖ్యలో ఉ పస్థితులై ఉండెను. ఇటువంటి సమయమున ఈ కుచేష్టలు ప్రాంతానికి ఎంత కష్టదాయకమైయ్యేవి. ఈ విధంగా ఈ అభిమాన్ యొక్క సంయోజకులు అర్థము చేసుకోలేరా. ఇటువంటి ఉద్దండ పూరితమైన పనులను సాధారణంగా ప్రభుత్వము దగ్గర ఉన్న ఉద్దండ తత్వములు తెలిసి చేస్తూ చేయిస్తూ ఉంటా. 'సండే హెూయా మండే ఖాబ్ ఖావో అండే' అనే విషయాని టీ.వి. చానల్ల ద్వారా లేక పత్రపత్రికల ద్వారా ప్రచారాన్ని కూడా ఈ దుష్ట శక్తుల చేతనే జరిగినది. ఢిల్లీలో ఆయోజింప బడిన రాష్ట్ర మండల ఆటల సందర్భమున విదేశీ ఆటగాళ్లకు, అధికారులకు మరియు అతిధులకు ప్రభుత్వము ద్వారా గోమాంసమును వడ్డించే సిగ్గుమాలిన ఏర్పాట్ల సమాచారము ఎప్పుడైతే ఢిల్లీలో 5 జనవరి 2010 నాడు హింస్తాన్ టాయిమ్స్‌లో ముద్రితమైతే పైన పేర్కొన్న వాక్యము యొక్క లేఖకుడు దీనికి విరుద్ధంగా ఆందోళన చేసెను. ఢిల్లీ ముఖ్యమంత్రి శ్రీమతి శీలా దీక్షిత గారిచే 23 జనవరి 2010న మరియు మహామహిమ్ రాష్ట్రపతి శ్రీమతి ప్రతిభా దేవీ సింగ్ పాటిల్‌చే 24 జనవరి 2010న కలిసి రెండు ప్రతినిధి మండలములు తమ విజ్ఞాపనమును ఇచ్చి ప్రభుత్వమును ఈ విదంగా మేల్కొల్పెను. 1994లో చెప్పిన విధంగా చట్ట పరంగా ఢిల్లీలో ఆవులను చంపి, మాంసమును చేసి, తన దగ్గర పెట్టుకోవడము వడ్డించడము లేక బయటినుండి తెప్పించడము నేరము. ఈ చట్టాన్ని ఉ ల్లంఘించినట్లయితే ఒక సంవత్సరము జైలు శిక్షపడును. దీని పరిణామమే రాష్ట్ర మండల ఆటలలో గోమాంసమును వడ్డించకూడదనే ఆదేశమును రాష్ట్ర పండల ఆటల ఆయోజన సమితి అధ్యక్షుడు సురేశ్ కల్‌మాడే చే ఇవ్వబడినది. ఇది 23 జులై సమాచార పత్రములలో కూడా ముద్రితమైనది. అందువలననే 25 జులై 2010న జంతర్‌మంతర్‌లో అనుకున్న విశాల ప్రదర్శనను మేము ఆపివేసినాము. ఢిల్లీ నగర పాలికలో పక్ష ప్రతిపక్షములు రెండూ కూడా గోమాంసమును వడ్డించే ఈ యోజనను గట్టిగా నిందిచారు. దేశమంతటా కోళ్ళపెంపకము, పందుల పెంపకము, కుందేళ్ళ పెంపకము, చేపల పెంపకము మొదలైన వ్యవసాయ ములను అగ్గువ చేయడము, ఎక్కువ కాలములోను ఇప్పించడము ఈ దుష్టశక్తుల చేతనే వ్యాపించబడినది. దీనిచే ఎక్కడైతే మద్యము అమ్మకాలు పెరిగనవో అక్కడ అపరాధముల గ్రాస్ కూడా పెరిగినది. ఇటువంటి దుష్ట శక్తులపై దృష్టిని పెట్టి వారి దుష్ట కోరికలను సఫలము రాకుండా మనము కూడా సావధానముగా, సక్రియముగా మరియు కటిబద్ధులుగా ఉండవలెను.

నిజానికి మన రాజ్యాంగ నిర్మాతలచే రాజ్యాంగాన్ని తయారుచేసే సమయమున ఒక పెద్ద పొరపాటు అనుచ్ఛేదము - 19లో జరిగినది. ఈ అనుచ్ఛేదము యొక్క ఒకటవ ఖండమున వాక్ స్వాతంత్ర్యము, సమ్మేళన స్వాతంత్ర్యము, సంగఠన స్వాతంత్ర్యము, భారతదేశములో తిరగడము, నివసించడము మరియు వ్యాపారము యొక్క స్వాతంత్ర్యము ప్రస్తావింపబడెను. దీనిలో ఏదైనాకూడా వృత్తి, ఉపజీవిక, వ్యాపారము లేక వ్యవసాయము చేసే ఈ వెసులుబాట పేరుతో వధశాలలను నడిపించడము, మద్యము దుకాణములు, బీడీ-సిగరేటు, పాన్, గుట్‌కా మొదలైన వాటి ఫ్యాక్టరీలు తెరవడము, మాంసము యొక్క వ్యర్థాలతో ఉత్పాదకత తెలుపడము, వైశ్యావృత్తిని వ్యవసాయమని మరియు నపుంసకులకు లైసెన్సులు ఇచ్చి మూర్ఖత్వమును పెంచడము మొదలగు అసామాజిక కార్యములు పెరగడానికి మార్గము ఈ అనుచ్ఛేదముతో చూపడుచున్నది. ఏ సమలైంగికత్వము చట్టపరంగా దండనీయ అపరాధముగా ఉండెనో ఇప్పుడు అదే అనియంత్రిత స్వేచ్ఛతో అపరాధము కాదు. వివాహము కాకుండానే స్త్రీ పురుషులు ఒకే ఇంట్లో ఉంటూ వైవాహిక జీవనమును గడపడము లేక పురుషుడు పురుషునితో మరియు స్త్రీ స్త్రీతో వివాహము చేసుకోవడము కూడా ఇప్పుడు చట్ట బద్ధమే అయినది. అందువలన ఈ అనుచ్ఛేదములో సంశోధన చేయడము అనగా వృత్తి, ఉపజీవిక, వ్యాపారము చేత సమాజములో క్రూరత్వము, హింస, వైమనస్యము, సాంప్రదాయ కత్వము, అశ్లీలత్వము పెరగడము, ప్రకృతి సమతుల్యత చెడిపోవడము లేక పర్యావరణము కలుషితము కావడము మరియు ప్రాకృతిక ఆపదల పృష్ఠభూమి తయారు కావడము వ్యక్తి యొక్క

శారీరిక, మానసిక, ఆత్మిక స్వాస్థ్యమునకు నష్టము చేకూర్చడము, ఏదైనా విశేష సముదాయము యొక్క ఆస్థ మరియు భావనలను కించ పరచడము ఇటువంటి పనులను సంపూర్ణముగా నిలిపివేయవలెను. నిజానికి ఒకటవ ఖండములో ఈయబడిన వెసులుబాటును ఇదే అనుచ్ఛేదము యొక్క 2, 3, 4, 5, 6, 7వ ఖండములలో ఈ స్వాతంత్ర్యము యొక్క హరణము రాజ్యముచే చేయబడునని విధానమైతే ఉన్నది కాని లోక సమ్మతము యొక్క వివరణ ప్రస్తావించలేదు. రెండవది భారతదేశములే ఏ ప్రాంతములోనైనా నివసించే లేక వ్యాపారము చేసే అధికారము ధారా-370 మరియు 369 ప్రతిబంధించి నవి దీనిని కొన్ని విశిష్ట ప్రాంతములు అనుసరిస్తున్నవి. వలసదారులు ఎంత మంచివారైనా లేక ఉద్యములైనా సరే మరియు వ్యాపారము ఎంత జనకళ్యాణకారమై ఉన్నా సరే. కాశ్మీర్‌లో భారత ప్రభుత్వము ప్రాంతీయ ప్రభుత్వము యొక్క అనుమతి లేకుండా పోస్టాఫీసు తెరవాలన్నా వారికి దీని గురించి భూమి లభించదు. నాగాలైండ్‌లో ఒకవేళ మనము ఏదైనా స్కూలు లేదా ధార్మిక సంగఠనము తయారు చేయలన్నా అక్కడ చేయ లేము. నిజానికి ఇది ఎటువంటి స్వాతంత్ర్యము లేక లోకతంత్రము ? ఈ విషయంపై అంటే లోక సమ్మతిని ఆదరిస్తూ ఉపజీవిక, వ్యాపారమును పరిభాషించడములో విముఖులమై మనము ప్రభుత్వముపై ఒత్తిడి తెచ్చి రాజ్యాంగములో వాంఛిత సంశోధనములు చేయవలెను దానిచే రాసాయనిక ఎరువులు, మాంసము, మద్యము మరియు తంబాకు ఆధారిక ప్రాణాంతక వ్యాపారములను ఆపవలెను.

నిజానికి మనము మాంసాహార విరుద్ధంగా మరియు శాకాహార సమర్థనంలో ఏ ఆందోళన ప్రారంభించబోవుచున్నామో ఆ ఆందోళనము శ్రమ సాధ్యము, వ్యయసాధ్యము మరియు సమయ సాధ్యము అగను కాని ఒకవేళ దేశంలో ఉన్న ధార్మిక, సామాజిక, శైక్షిక, చికిత్సక, సర్వదయి సంస్థలు, పత్ర పత్రికలు మరియు సోషల్ మీడియా కలిసి కట్టుగా ఈ దిశలో ప్రయత్నించినట్లయితే ఈ ఆందోళన యొక్కసకారాత్మక పరిణామముల చేత మన సమాజము లేక రాష్ట్రము సహజముగా లాభాన్వితమగును. అందుకు మీరందరికి మా ప్రార్థన ఏమనగా ఒక సశక్త సభను ఏర్పాటు చేసి, యోజనాయుత మార్గమును స్వీకరించి ఈ ఆందోళనను సఫలము చేయండి.

అనువాదకులు : డా॥ విశ్వశ్రవాచార్య

# రాజకీయ నాయకులకు ఉండాల్సింది రామనీతి

** శ్రీ పీఠాధిపతి, రాష్ట్రీయ హిందూసేన వ్యవస్థాపకుడు పరిపూర్ణానంద స్వామి



ఆర్ష గురుకులంలో యాగశాలను ప్రారంభిస్తున్న పరిపూర్ణానంద స్వామి

**కామారెడ్డి రూరల్, ఫిబ్రవరి 11 :** రాజకీయ నాయకులకు ఉండాల్సింది రాజనీతి కాదని, రామనీతియని, అప్పుడే దేశం బాగుపడుతుందని శ్రీ పీఠాధిపతి, రాష్ట్రీయ హిందూ సేన వ్యవస్థాపకుడు పరిపూర్ణానందస్వామి అన్నారు. మండలంలోని పాతరాజంపేట శివారు ఆర్ష గురుకులంలో ఆదివారం జరిగిన 31వ యోగా శిబిరం ముగింపులో ఆయన పాల్గొని యాగశాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, మనం దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని అనుకుంటున్నా కానీ, నిజంగా బ్రిటీష్ వారి ముసుగులోనే పాలన కొనసాగుతుందన్నారు. బ్రిటీష్ వారి కుట్రలు, కుతంత్రాలే ప్రస్తుతం అమలవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవేళ మనకు నిజమైన స్వాతంత్ర్యం వచ్చి ఉంటే మన విద్య, సంస్కృతి మరోలా ఉండేవని, జీవన ప్రమాణాలు మారి, ధర్మం నాలుగు పాదాలపై నడిచేదన్నారు. ఇది వ్యవస్థ కాదని, పెద్ద అవస్థయని ఆరోపించారు. ధర్మం పూర్తిగా రాజకీయ నాయకుల కబంధహస్తాల్లో చిక్కుకుందన్నారు. మనవద్ద అద్భుతమైన సంస్కృతి ఉందని, దేశాన్ని నడిపించేది సంస్కృతం, సంస్కృతి అని పేర్కొన్నారు. సంస్కృతంలో రాసేది చదువుతారు, చదివేదే రాస్తారని, ఆంగ్లంలో కొన్ని పదాలు సైలెన్స్‌గా ఉంటాయన్నారు. మనం ఎలా జీవించాలనేది సంస్కృతి నేర్పుతుందన్నారు. ఎక్కడా లేని సంస్కృతి ఆర్ష గురుకులంలోనుందన్నారు. కార్పోరేట్ పాఠశాలలు, ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థులను సమాజానికి ఉపయోగపడేలా చేయడం లేదని, ఆర్ష గురుకులంలోని విద్యార్థులు ఏ స్థాయిలో ఉన్నా బంధాలు తీసుకోమని, ఇవ్వమని ప్రతిజ్ఞ చేయడం అభినందనీయమన్నారు. ఈ సంస్కృతి అన్ని పాఠశాలల్లో రావాల్సిన అవసరమెంతైనా ఉందన్నారు. విద్యార్థులపై అధిక భారం మోపుతుండడంతో ఎన్నో కార్పొరేట్ పాఠశాలలు, కళాశాలల్లో ఎంతోమంది విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, ఆర్ష గురుకులాల్లోని వేద విద్యార్థులు ఏ ఒక్కరూ చనిపోయిన దాఖలాలు లేవన్నారు. ప్రతీ మనిషికి ధైర్యం ఉంటే ధనం లేకున్నా పర్వాలేదన్నారు. సమాజానికి సంస్కారంతో పాటు ధైర్యాన్ని ఇవ్వాల్సిన అవసరమెంతైనా ఉందన్నారు. అలాగే వైద్యరంగం పూర్తిగా డబ్బుమయమైపోయిందన్నారు. పేద దేశం బాగుపడాలంటే ముందు దీపాలను బయటకు తీసుకురావాల్సిన అవసరమెంతైనా ఉందన్నారు. దేశం ఒక తపోభూమియని, ఇక్కడ ఒక రాముడు, ఒక సీతగా పుట్టాల్సిన అవసరమెంతైనా ఉందన్నారు. రాజకీయ నాయకులకు ఉండాల్సింది రాజనీతి కాదని, రామనీతి కావాలన్నారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో ధర్మ పోరాటం మొదలైందని, మరింత ఉధృతం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇందులో భాగంగానే రాష్ట్రీయ హిందూసేనను మొదలుపెట్టామన్నారు. ఆర్ష గురుకులం వ్యవస్థాపకుడు బ్రహ్మానంద సరస్వతి, సీఎం కేసీఆర్ గురువు మృత్యుంజయశర్మ, శ్రీధర్‌రావు, విఠల్ రావు, ధర్మవీర్, సునీత, వేదాకర్, మార పెద్ద బాలన్న, బ్రాహ్మణ అధ్యక్ష, కార్యదర్శులు పద్మ, కొత్తపల్లి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమానికి ముందు యోగా సాధకులు నిర్వహించిన పలు విన్యాసాలు పాల్గొన్నవారందరినీ ఎంతగానో ఆకట్టుకున్నాయి.





# పాతంజలి యోగ ప్రదీపిక నుండి

-: జీవుని స్వాభావిక శక్తి : 24 విధములు :-

(ఓ.౩మ్)

1. బల, 2. పరాక్రమ, 3. ఆకర్షణ, 4. ప్రేరణ, 5. గతి, 6. భీషణ, 7. వివేచన, 8. క్రియా, 9. ఉత్సాహ, 10. స్మరణ, 11. నిశ్చయ, 12. ఇచ్ఛా, 13. ప్రేమ, 14. ద్వేష, 15. సంయోగ, 16. విభాగ, 17. సంయోజక, 18. విభాజక, 19. శ్రవణ, 20. స్పర్శన, 21. దర్శన, 22. స్వాదన, 23. గంధ, 24. గ్రహణ జ్ఞానములును.
(ఈ 24 సామర్థ్యములు జీవునకు ముక్తిలోనుండును. వీనితో ముక్తి ఆనందము అనుభవించును.)




• శుద్ధజీవాత్మ

1. చిత్తుకా మండలము. (మామూలు తెలుపురంగు ప్రకాశము).
2. అహంకార మండలము. (నీలిరంగు ప్రకాశము).
3. ప్రాణ మండలము. (గులాబిరంగు ప్రకాశము)
4. ప్రకృతి మండలము. (1. సత్వ, తెల్లరంగు), (2. రజో, ఎర్రరంగు), (3. తమో, నల్లరంగు).
5. బ్రహ్మ మండలము. (అచ్చము బంగారురంగు ప్రకాశము).

## 1. జీవుని అవస్థలు (3) :-

1. జాగ్రతవస్థ. — 2. స్వప్నావస్థ. — 3. సుషుప్తవస్థ.

## 2. కోశములు (5) :-

| 1. అన్నమయ కోశము | 2. ప్రాణమయ కోశము | 3. మనోమయ కోశము | 4. విజ్ఞానమయ కోశము | 5. ఆనందమయ కోశము |
| --- | --- | --- | --- | --- |
| 1. చర్మము<br>2. ఎముకలు, రక్తమాంసాదులు మున్నగు శరీరము. | 5. ప్రాణములు<br>1. ప్రాణము,<br>2. అపానము,<br>3. వ్యానము,<br>4. ఉదానము,<br>5. సమానము. | 5. కర్మేంద్రియములు<br>1. చేతులు, 2. కాళ్ళు (పాదములు)<br>3. నోరు, 4 గుదము,<br>5. మూత్రేంద్రియము. | 5. జ్ఞానేంద్రియములు<br>1. చక్షువు, 2. నాసికము,<br>3. శ్రోత్రము, 4. జిహ్వ,<br>5. త్వక్. | 1. ప్రీతి, 2. ప్రసన్నత<br>3. న్యూనానందము,<br>4. అధికానందం,<br>5. ఆనందమునకాధారమైన కారణరూపము (ప్రకృతి). |

## 3. స్థూలభూతములు (స్థూల శరీరము) (5) :

1. పృథ్వీ 2. జలము. 3. అగ్ని. 4. వాయువు. 5. ఆకాశము.

## 4. సూక్ష్మ శరీరము

[(5. ప్రాణములు) + (5. ఉప ప్రాణములు) + (5. జ్ఞానేంద్రియములు) (5 తన్మాత్రలు) + (మనస్సు + బుద్ధి) = 17 తత్వములు]

| (5. ప్రాణములు) | (5. ఉప ప్రాణములు) | (5. జ్ఞానేంద్రియములు) | (5 తన్మాత్రలు) | మనస్సు | బుద్ధి |
| --- | --- | --- | --- | --- | --- |
| 1. ప్రాణము (గుండెలో). | 1. దేవదత్తము (ఆవులింతలు) | 1. చక్షువు (కన్నులు) | - రూప. | తెలుపు రంగు. | మామూలి పసుపుపచ్చ రంగు. |
| 2. అపానము (గుదేంద్రియము). | 2. కూర్మము (కంటిరెప్పలు) | 2. నాసిక (ముక్కు) | - గంధ. | | |
| 3. వ్యానము (నాభి దగ్గర). | 3. నాగదత్తము (ఎక్కిళ్ళు) | 3. శ్రోత్ర (చెవులు) | - శబ్ద. | | |
| 4. ఉదానము (కంఠంలో). | 4. క్రికలము (ఆకలిదప్పులు) | 4. జిహ్వ (నాలుక) | - రస. | | |
| 5. సమానము(శరీరములో రక్త ప్రసరణ). | 5. ధనుంజయము (మరణాంతము శరీరము వివంచీకృతమగుచున్నది) | 5. త్వక్ (చర్మము) | - స్పర్శ. | | |

ఈ 17 తత్వముల సముదాయము జన్మ-మరణాదులందును జీవుని వెంట నుండును. దీనిని వాహక శరీరమందురు.

## 5. శరీరము లు (4) :

**1. స్థూల శరీరము** — దేహము
1. అన్నమయ కోశము

**2. సూక్ష్మ శరీరము**
2. ప్రాణమయ కోశము.
3. మనోమయ కోశము.
4. విజ్ఞానమయ కోశము.

**3. కారణ శరీరము**
5. ఆనందమయ కోశము :
(దీనిలో జీవుడు సుషుప్తి - గాఢ నిద్రను అనుభవించును. ఇది ప్రకృతి రూపమగుట వలన సర్వత్ర విభువ జీవులందరికి ఒక్కటే శరీరము. జీవునకు గాఢ నిద్రలో కలుగును. ఆనందమునకు, ఈ కారణ శరీరము-ఆధారము. ఇదియే ఆనందమయ కోశముగా చెప్పబడినది.

**4. తురియ శరీరము (స్వాభావిక శరీరము)**
(జీవుని స్వాభావిక గుణములు :)
1. ఇచ్ఛా, 2. ద్వేషము, 3. ప్రయత్నము, 4.సుఖము, 5.దుఃఖము. (ఇవి ముక్తిలో నుండును. దీనితో జీవుడు ముక్తి సుఖమును అనుభవించును). 6.జ్ఞానము.

అనుభవ కర్త:
అచ్చుగట్ల సాంబయ్య ఆర్య
ఇంటి నెం. 3-11-139, వైదికనిలయము,
వీరన్నపేట, (పాలమూరు) మహబూబ్‌నగర్ జిల్లా. - 509001.
అం.ప్ర.
ఫోన్: ~~41578~~ 280015

కృణ్వంతో (ఓ3మ్) విశ్వమార్యం (ఋగ్వేదము)

# 33 దేవతలు.

## జీవునికి - దేవునికి గల బేధము.

మూడు బేధములు.

క్లేశ కర్మ విపాకాశయై రపరామృష్టః
పురుష విశేష ఈశ్వరః - యోగ ౧ - ౨౪

1. క్లేశము. 2. కర్మ. 3. విపాకాశయము.

పై మూడింటితో సంబంధము గలవాడు జీవుడు.

పై మూడింటితో సంబంధము లేనివాడు ఈశ్వరుడు.

1. క్లేశము : (కష్టము) అయిదు విధములు.

1. అవిద్య. 2. అస్మిత. 3. రాగము. 4. ద్వేషము. 5. అభినివేశము.

అ) అవిద్య : ఉన్న వస్తువును ఉన్నట్లు తెలుసుకొనకపోవుట (భ్రాంతి).

-:అవిద్య నాలుగు రకాలు:-

1. అనిత్యాన్ని నిత్యమనుకోవటం (శరీరము).
2. అశుచిని శుచి అనుకోవడం.
3. దుఃఖాన్ని సుఖమనుకోవడం.
4. ఆత్మ కాని దానిని ఆత్మ అనుకోవటం.

ఆ) అస్మిత : బుద్ధికి జీవునికి ఉన్న బేధం తెలియకపోవుట.

ఇ) రాగం : ప్రేమ. (కష్టము కలిగించేది కాదు). (భ్రమ)

ఈ) ద్వేషం : వైర భావం (కష్టము కలిగించేది).

ఉ) అభినివేశం : నేను చావకుండా ఉండాలని అనుకోవడం.

2. కర్మ : మంచి చెడ్డ పనులను చేస్తే వచ్చే ఫలితాలను కర్మలని అంటారు.

3. విపాకాషయము: ఒక పనిని ఎల్లకాలము జ్ఞాపకము ఉంచుకోవటం. "ముద్ర పడడం" (సంస్కారము).

## జీవుడు నవరంధ్రాల గుండా పోతాడు.

1.కండ్లు(2) 2.చెవులు.(2) 3.ముక్కు (2) 4.నోరు.(1)=(7 రంధ్రములు)

5. మూత్రేంద్రియము (1) 6. మలద్వారము (1) = 2 రంధ్రములు)

పై మొదటి ఏడు రంధ్రముల ద్వారా జీవుడు వెళ్లిపోతే మంచి జన్మలు ధరిస్తాడు. మిగిలిన రెండు చెడు రంధ్రముల ద్వారా జీవుడు వెళ్ళిపోతే (మలినములో ఉన్న జీవులు) చెడు జన్మలను ధరిస్తాడు.

| | |
|---|---|
| 1. వసుదేవతలు | 8. |
| 2. రుద్ర దేవతలు | 11. |
| 3. ఆదిత్యదేవతలు | 12. |
| 4. ఇంద్రుడు | 1. |
| 5. ప్రజాపతి | 1. |
| 6. అధిష్టాన దేవత | 1. |
| మొత్తము | 34. |

మూడు విధములగు సాధనములు.

1. తపస్సు. 2. బ్రహ్మచర్యము. 3. శ్రద్ధ.
1. తపస్సుతో శారీరక సాధన.
2. బ్రహ్మచర్యముతో మానసిక సాధన.
3. శ్రద్ధతో ఆత్మిక సాధన.

### 1. అష్టావసవః : వసు దేవతలు 8.

1. భూమి, 2.జలము, 3. అగ్ని, 4. వాయువు, 5. ఆకాశము, 6. సూర్యుడు, 7. చంద్రుడు, 8. నక్షత్రములు (ప్రాణులు నివసించుటకు వీలు కలవి)

### 2. ఏకాదశ రుద్రః-రుద్ర దేవతలు11.

మన శరీరములో 10 ప్రాణాలుంటాయి.

1. ప్రాణము. 2. అపానము. 3. వ్యానము. 4. ఉదానము. 5. సమానము. 6. దేవదత్తము. 7. కూర్మము. 8. నాగము. 9. క్రికలము. 10. ధనుంజయము. 11. జీవుడు.

### 3. ద్వాదశ ఆదిత్యః - ఆదిత్య దేవతలు 12.

12 మాసములు. (ఈ మాసములు సూర్యుని వలన ఏర్పడుతాయి). 'ఆదత్తే ప్రాణ ఇతి ఆదిత్యాః' ప్రాణములను12 నెలలలో గ్రహిస్తుంది. (ఆయుషును తీసుకెళుతుంది.)

4. ఇంద్రః (ఇంద్రుడు) 1 : ఐశ్వర్యము కలిగించే వస్తువు. (విద్యుత్తు).

5. ప్రజాపతిః : ప్రజాపతి 1 : యజ్ఞము. (జీవుల పోషణార్థము)

6. అధిష్టాన దేవత 1 : 34వ దేవత పరమేశ్వరుడు.

జీవుడు, పరమేశ్వరుడు ఈ రెండు చేతన దేవతలు. మిగతా 32 దేవతలు జడ దేవతలు.

(సృష్టిలో ఇంతకన్న మించిన దేవతలు లేరు).

## దూరములు 3 రకాలు.

1. స్థాన దూరము. 2. కాల దూరము. 3. అవిద్య దూరము.

1. స్థాన దూరము : ఒక నగరము నుండి వేరొక నగరమునకు మధ్య గల దూరం

2. కాలదూరము : శ్రీ స్వామి దయానందుల వారు ఆర్య సమాజము 1875లో స్థాపన చేసినారు. అప్పటి నుండి ఇప్పటి వరకు జరిగినది కాల దూరము.

3. అవిద్య దూరము : ఒక వస్తువుని మన దగ్గర పెట్టుకొని మరచి పోతాము. దగ్గర ఉండి కూడా గుర్తించము. ఉదా: చంకలో పిల్లను పెట్టుకొని ఊరంతా వెతికినట్టు. (భగవంతుడు "సర్వంతర్యామి". అంతట ఉన్నవాడు. అతడు మనకు అతి సమీపములో ఉన్నాడు. కాని అవిద్య చేత అతనికి మనము దూరముగా ఉన్నాము.)

## దేవత అంటే. (మనిషిని)

(ఈ దిగువ నిర్వచనము)

దేవత అంటే వేదాలకు భాష్యము వ్రాసిన వాడు "యాస్కాచార్యుడు" ఇలా చెప్పినాడు.

1. దానాద్వా : (దాన గుణము వల్ల)
2. ద్యోతనాద్వా : (తాను స్వంత ప్రకాశము వలన)
3. దీపనాద్వా : (దీపము మాదిరిగా తాను ప్రకాశిస్తూ ఇతరులకు ప్రకాశింపచేసేది)
4. ద్యుస్థానము : (సూర్యుడు, చంద్రుడు, నక్షత్రాలు ఇతరులు)

ఇవి వెలుగును, దానాన్నిస్తూ, ఫలితాన్ని ఆశించవు. (అందువల్ల మనుష్యులలో ఇవి కలవారిని దేవతలంటారు)

## భగవానుడంటే (మనిషిని).

(ఈ దిగువ నిర్వచనము)

భగవంతుడంటే భగము కలవాడు.

1. ఐశ్వర్యము గలవాడు. 2. ధర్మము చేయువాడు. 3. యషస్సు (కీర్తి) సంపాదించువాడు. 4. సంపద కలవాడు. 5. జ్ఞానము కలవాడు. 6. వైరాగ్యము కలవాడు.

ఈ పై 6 గుణములు ఉన్నవాళ్లే భగవానుడు అని పిలువబడును.

## 4. వేదములు.

1. ఋగ్వేదము. 2. యజుర్వేదము. 3. సామవేదము. 4. అథర్వణ వేదము.
(జ్ఞాన) (కర్మ) (ఉపాసన) (విజ్ఞానము)

1. జ్ఞానము : ఋగ్వేదములో ఉన్నది. (బ్రహ్మచర్యాశ్రమము)
2. కర్మ : యజుర్వేదములో ఉన్నది. (గృహస్థాశ్రమము)
3. ఉపాసన : సామవేదములో ఉన్నది. (వానప్రస్థాశ్రమము)
4. విజ్ఞానము : అథర్వణ వేదములో ఉన్నది. (సన్యాసాశ్రమము)

ఫోన్ : 41578 290016
అచ్చుగట్ల సాంబయ్య ఆర్య
ఇంటి నెం : 3-11-39, వైదిక నిలయం, వీరన్నపేట, పాలమూరు,
మహబూబ్‌నగర్ జిల్లా - 509 001. ఆం.ప్ర.







కృణ్వంతో ≡(ఓ3మ్)≡ విశ్వమార్యం (ఋగ్వేదము)

# అష్టచక్రములు మరియు అష్టాంగ యోగముల వివరణ

| వ. నెం. | చక్రములు | అంగుళముల నిలయములు | దళములు | రంగులు | గడియలు (1 గడియకు 24 ని॥లు) విగడియలు (మనుష్యుని ఒకరెప్పపాటు కాలము 12 వి.ఘ.) | జపము |
|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 |
| 1. | మూలాధార చక్రము (గుదేంద్రియము) | ఇది పృథ్వితత్వము గలదై | నాలుగు రేకులు | పసుపు రంగుతో వెలుగుచుండును | 1......................40 | ఆరువందల హంస జపము జరుగును. |
| 2. | స్వాదిష్టానచక్రము (పొత్తి కడుపు) | పైన 2 అంగుళములలో జలస్థానమై | ఆరు దళములు వెలుగుచుండును. | తెలుపు వర్ణమున | 16......................40 | ఆరువేల హంస జపము జరుగును. |
| 3. | మణిపూరక చక్రము (నాభి) | పైన 3 అంగుళములలో అగ్ని నిలయమై | పది దళములు | ఎరుపు రంగుతో వెలుగుచుండును. | 16......................40 | ఆరువేల హంస జపము జరుగును. |
| 4. | అనహోతచక్రము (హృదయము) | పైన 10 అంగుళములలో వాయు నిలయమై | పన్నెండు దళములు | పొగ వర్ణముతో వెలుగుచుండును. | 16......................40 | ఆరువేల హంస జపము జరుగును. |
| 5. | విషుద్ధ చక్రము (గొంతుక్రింద గుంత) | పైన 12 అంగుళములలో కంఠమందున గగననిలయమై | పదహారు దళములు | నీలిరంగుతో వెలుగుచుండును. | 2......................45 | వెయ్యి హంసల జపము జరుగును. |
| 6. | పింగళి చక్రము (గొంతుగుండె) | పైన 2 అంగుళములలో కంఠమందున గగననిలయమై | పదహారు దళములు | నీలిరంగుతో వెలుగుచుండును. | 2......................45 | వెయ్యి హంసల జపము జరుగును. |
| 7. | ఆజ్ఞా చక్రము (నొస్టి) | పైన 12 అంగుళములలో భ్రూమధ్యమున అంతఃకరణకు నిలయమై | రెండు దళములు | శుద్ధ వర్ణమున వెలుగుచుండును. | 2......................40 | వెయ్యి హంసల జపము జరుగును. |
| 8. | సహస్రార చక్రము (బ్రహ్మ రంధ్రము) | ఈ చక్రములకు నడినెత్తిపైన బ్రహ్మారంధ్రము ఒకటున్నది. ప్రణవనిలయమై తేజోమయమై | వెయ్యి దళములు | కమలమందున వెలుగుచుండును. (కుండలి ప్రవేశము) | 2......................6 | వెయ్యి హంసల జపము జరుగును. |

(ఏకాగ్రతతో మనసు నిలిపిన ఓంకారము వినిపించును)

-: ఓం శాంతిః శాంతిః శాంతిః :-

అచ్చుగట్ల సాంబయ్య ఆర్య ఫోన్ : 41578
ఇంటి నెం : 3-11-39, వైదిక నిలయం, వీరన్నపేట, పాలమూరు,
మహబూబ్‌నగర్ జిల్లా - 509 001. ఆం.ప్ర.

# A perverse ploy

## I am a man of faith. The cynical political calculation of Ram Janmabhoomi movement is intolerable to me



SWAMI AGNIVESH

I SHALL DIE a miserable wretch if I don't utter the truth I know. I follow Maharshi Dayanand. He saw paramatma (or God) as the light of truth. And truth cannot be stretched to suit convenience nor shrunk to fit cowardice.

The Ram Janmabhoomi movement is a political ploy, conceived in cynical electoral calculations, in which the faith of the masses is deployed only as firepower and fraudulently projected as religious fervour. I am surprised that anyone can determine the exact place of Lord Ram's birth, born thousands of years ago. The question of someone usurping Ram Lalla's real estate comes only if the exact spot of his birth is determined. There are 16 rival claimants to this distinction in Ayodhya itself.

I have participated in various efforts to settle this dispute from the time of Rajiv Gandhi. Rajiv must bear a large share of the blame for reviving this imbroglio. If ever there was a monument to the appeasement politics of the Congress, it is this issue. The party played both sides of the game. And who does not know that P V Narasimha Rao, as prime minister in 1992, connived in the demolition of the masjid, if only to get a thorn out of his path?

I participated in Prime Minister V P Singh's effort to settle the dispute. L K Advani was offered a vast stretch of land, adjoining the site of the mosque — nearly 60 acres, in lieu of 2.7 acres. It was his shrewd unwillingness to settle the dispute that made him invent the obstinate slogan, "mandir wahin banayenge". Justice Krishna Iyer, B G Verghese and I pursued the issue with Prime Minister Chandra Shekhar and, when matters seemed poised for a settlement, Rajiv Gandhi became worried that the credit would go to the then PM, and he brought down the four-month-old Union government on a flimsy pretext.

All along, the Muslim side of the dispute was eager to have the matter settled. I was in regular touch with Syed Shahabuddin, who was then convener of the Babri Masjid Action Committee. Then, as now, all they wanted was an assurance that other mosques would not be targeted once this ground was conceded. They also wanted an honourable exit from this issue. When they say, "let the court decide", that is precisely what they mean. It is regrettable that the courts in this country haven't addressed the matter head on.

My main concern is that people are being perversely misled, and their credulity exploited for political gains by those who do not care a pin for the spiritual greatness of the Vedic faith. As an ardent devotee of this incomparable spiritual heritage, I feel cheated and violated.

I have examined this matter, looking for some evidence with which to persuade a blank. Tulsidas, the greatest Ram bhakt of all time, who lived at the time when the temple is alleged to have been destroyed by Mir Baqi in 1528, by the river Sarayu, does not mention it. Nor do Guru Gobind Singh, or Shivaji, or Vivekananda, or Dayanand. There is not a shred of credible evidence to legitimise this dance of aggression, which mocks God. This should be obvious to all from the assertion that "matters of faith are not justiciable". I am a man of faith. So, I need to say: This is an unthinkably dangerous stand to take. Every atrocity, every crime, every injustice can be justified by dressing it up as faith. Faith must be rational. Blind faith is dangerous.

What hurts me most is the utter irrationality of this communal agenda. If we say that Ram is God, and God is omnipresent — and God cannot be omnipresent unless he is formless — how can we fix him to a tiny spot in a geographic location? It is an outright insult to human intelligence; what to say of the majesty of God? And it exasperates me that millions are being misled and their souls corrupted with communal hatred, using this palpable falsehood mouthed in the name of Lord Ram.

Gandhi too was a Hindu. He died with the name of Ram on his lips. His devotion cannot be doubted. Not only did the Ram Mandir issue not matter to him, he was clear that temples — indeed all places of worship — do not possess the godliness they claim. He could not accept, being a rational human being, that God sat in the form of an idol in any temple, church or mosque. Gandhi rarely wasted his time in temples; because he was in communion with God everywhere. Whenever he visited temples, he complained of their uncleanness. Sacred cities were also the dirtiest.

Hinduism, unlike Christianity or Islam, is about family-oriented spirituality. We know that God is not partial to priests. So, our home is also our temple. Only when the Vedic vision declined and caste interests gained the upper hand did priests become middle men for us. Since then, the Sanatan faith has languished under the tyranny of the priestly class, who dimmed its light with superstition, exploitative ritualism and crippling obscurantism. This has been the main reason for our weakness as a people. So, we fell easy prey to forces from beyond our borders. A bunch of Mughal conquerors and later, a rag-tag group of English merchants conquered one of the largest human collectives in history.

India will never progress unless we rid the Sanatan community of its accretion of superstition and irrationality. The Ram Janmabhoomi movement is a regression to irrationality and communal perversity. It is cast as a religious war against a community to pander to cheap popular sentiments. Only those who do not know the Vedic faith can think of this as windfall for Hinduism. I know and love this faith, and I cannot swallow its perversion for that very reason.

*The writer is a Vedic scholar and social activist*

Dateof Publication 2nd & 17th of every Month, Date of posting 3rd and 18th of every month
आर्य जीवन 18-02-2018 Registered-Reg. No. HD/783/2018-20 RNI No. 52990/93

# ఆర్య జీవన్

హిందీ-తెలుగు ద్విభాషా పక్ష పత్రిక

Editor: **Vithal Rao**, M.Sc. LL.B., Sahityaratna
Arya Prathinidhi Sabha AP-Telangana, Sultan Bazar, Hyderabad-95.
Phone No. 040-24753827, 66758707, Fax : 040-24557946
Request to donate Rs. 250/- సంపాదకులు : విఠల్ రావు, మంత్రి సభ

To,

## దయానంద సరస్వతి

[illegible]



అంతర్వాణి

[illegible]

– డాక్టర్ అయాచితం నటేశ్వరశర్మ

కీ॥ శే॥ పసుపర్తి వెంకటేశ్వర రావు గారికి
ఆర్య ప్రతినిధి సభ వైపున

## శ్రద్ధాంజలి



పెద్దపల్లి గ్రామం (కరీంనగర్) ఆర్య సమాజ్ వ్యవస్థాపకులు, సేవాపరాయణులు పసుపర్తి వెంకటేశ్వర రావు గారు 03 ఫిబ్రవరి 2018 శనివారం, రోజున తమ 85వ ఏట దివంగతులయ్యారు. మహర్షి దయానంద్ సరస్వతి అనన్య భక్తులు, ఆదర్శ ఆర్య సమాజికులు, వైదికధర్మ ప్రచారానికి, వైదిక సాహిత్య ప్రచురణల ద్వారా, ఆర్య విద్వాంసుల ఉపన్యాసాల ద్వారా, అనేక కార్యక్రమాలు నిర్వహించి, శాయశక్తుల కృషి చేశారు. వివిధ ధార్మిక, సామాజిక, సాంస్కృతిక రంగాలలో కూడా ఎనలేని సేవలందించి కీర్తి గడించారు. అట్టి సేవా పరాయణున్ని కోల్పోవుట, వారి కుటుంబానికే కాకుండా, సామాజిక రంగానికి కూడ తీరనిలోటు.

ఆర్య ప్రతినిధి సభ, ఆ.ప్ర.-తెలంగాణ తరపున వారికి శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము. భగవంతుడు వారి ఆత్మకు, శాంతిని, సద్గతినీ ప్రసాదించాలని ప్రార్థిస్తున్నాము. వారి కుంబ సభ్యులకు మా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాము.

కీ॥ శే॥ అచ్చుగట్ల సాంబయ్య మహబూబ్‌నగర్ గారికి



ఆర్య ప్రతినిధి సభ వైపున

## శ్రద్ధాంజలి

చౌదరిగూడెం వాస్తవ్యులైన శ్రీ అచ్చుగట్ల సాంబయ్య ఆర్య గారు 1965 ప్రాంతము నుండి మహబూబ్‌నగర్‌లోనే నివసిస్తు వచ్చారు. శ్రీ సాంబయ్య గారికి ఆర్య సమాజము పట్ల అమితమైన అభిమానం. ఆర్య సమాజ సిద్ధాంతాలతో ఏనాడు రాజీపడి వక్రీకరించలేదు. తూచ తప్పకుండా సిద్ధాంతాలను అనుసరించి జీవించాలని ప్రతిఒక్కరికి చెప్పేవారు. అవసరమైతే కఠోరముగా చెప్పేవారు. సామాన్య కుటుంబములో జన్మించిన సాంబయ్య గారు తన ప్రతిభను పెంచుకుంటు ప్రభుత్వము ద్వార మాస్టర్ కటర్‌గా నియమింపబడ్డారు. ప్రభుత్వంలో దాదాపుగా 33 సం॥రాలు పనిచేసి ఎంతో మందికి కుట్టుమిషన్ నేర్పించడంలో కృత-కృత్యులు అయ్యారు. ఏ స్థానంలో ఏక్కడ పనిచేసిన ఆర్య సమాజ సిద్ధాంతములను ప్రచారం చేసేవారు. ఆర్య సమాజానికి అమూల్యమైన సేవలందిచిన సాంబయ్య గారు ఫిబ్రవరి 11వ తేదినాడు స్వర్గస్థులయ్యారు. 12వ తేదినాడు మహబూబ్‌నగర్‌లో వైదిక రీతిని అనుసరించి అంతక్రియలు నిర్వహించడం జరిగినది. అంతక్రియలో ఆర్య సమాజ్ మహబూబ్‌నగర్‌కు సంబంధించిన అధికారులు, కార్యకర్తలు, పురోహితులు మరియు ఆర్య ప్రతిసభ మంత్రి శ్రీ విఠల్ రావు గారు పాల్గొన్నారు. 13వ తేదినాడు ఆర్య సమాజ్ మహబూబ్‌నగర్ కీ॥ శే॥ సాంబయ్య గారికి శ్రాద్ధంజలి ఘటించడము కూడ జరిగినది. కీ॥ శే॥ సాంబయ్య గారికి ఆర్య ప్రతినిధి సభ పక్షాన వినమ్రత శ్రద్ధ సుమాంజులు.

THE VIEWS & THE NEWS PUBLISHED IN THIS ISSUE MAY NOT NECESSARILY BE AGREEABLE TO THE EDITOR
*Editor* : Vithal Rao Arya ● Email : acharyavithal@gmail.com, Mobile : 09849560691

సంపాదకులు : శ్రీ విఠల్‌రావు ఆర్య మంత్రి సభ, ఆర్యప్రతినిధి సభ ఆ.ప్ర.-తెలంగాణ, సుల్తాన్‌బజార్, హైదరాబాద్-95. Ph: 040-24753827, Email:acharyavithal@gmail.com
संपादक : श्री विट्ठलराव आर्य मंत्री सभा ने सभा की ओर से समता आकृति प्रिन्टर्स में मुद्रित करवा कर प्रकाशित किया ।
प्रकाशक: आर्य प्रतिनिधि सभा आं.प्र.-तेलंगाना, सुल्तान बाज़ार, हैदराबाद तेलंगाना-500095.